keratam.in

కెరటం
(సామాన్యుడి ఆయుధం) న్యూస్

www.digital.keratam.in

గురువారం, 10 ఆగష్టు 2023



తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం

# జిల్లా కమిటీ ఎన్నిక

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా షేక్.ఆంకుషావలి
- అసోసియేట్ ప్రెసిడెంట్‌గా అశోక్ చౌహాన్ ఏకగ్రీవ ఎన్నిక
- అభినందనలు తెలియజేసిన టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ జిల్లా అమరానేని రామారావు


2



# నేడు గూడెంకు వనమా..

- సుప్రీంకోర్టు స్టే అనంతరం తొలిసారి నియోజకవర్గానికి రాక..
- స్వాగతం పలికేందుకు కార్యకర్తలు, నాయకుల భారీ ఏర్పాట్లు
- నాయకులగూడెం నుంచి కొత్తగూడెం మార్కెట్ యార్డు వరకు ర్యాలీ..
- సుమారు 5వేల బైక్‌లతో.. భారీ గజమాలలతో కొనసాగనున్న ర్యాలీ





**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లగా.. వనమా వెంకటేశ్వరరావుకు స్టే ఇచ్చిన తర్వాత తొలిసారిగా నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో అడుగుపెట్టనున్నారు. మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే వనమా, ఆయన తనయుడు రామకృష్ణ బుధవారం సీఎం కేసీఆర్ నుండి పిలుపు రావడంతో మధ్యాహ్నం ప్రగతి భవన్‌కి వెళ్లిన ఎమ్మెల్యే వనమా ముఖ్యమంత్రితో లంచ్ చేసి నియోజకవర్గ అభివృద్ధి పై సుదీర్ఘంగా చర్చించారు. నేడు గురువారం హైదరాబాదు నుండి బయలుదేరి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కొత్తగూడెం రానున్నారు. అందుకు ఆయనకు స్వాగతం పలికేందుకు కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సుజాతనగర్ మండలం నాయకులగూడెం వద్ద నుండి భారీ ఊరేగింపుతో నియోజకవర్గంలోకి తోడుకొని రావాలని భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుజాతనగర్ మండలం నాయకులగూడెం వద్ద నుండి వేలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, వనమా అభిమానులు హాజరై భారీ ర్యాలీతో సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి మండలాల నుండి మార్కెట్ యార్డు వరకు ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు చేయనున్నారు. 200 మంది కళాకారులు నృత్యాలు చేస్తుండగా.. నాయకులగూడెం నుంచి లక్ష్మిదేవిపల్లి వరకు వనమా బీఆర్ఎస్ కార్యకర్తలను, అభిమానులను కలుసుకుంటూ.. వారికి అభివాదం చేస్తూ ర్యాలీ కొనసాగించనున్నారు. కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా వనమాకు స్వాగత ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. బంజారా నృత్యాలు.. డప్పు వాయిద్యాలతో ర్యాలీ కొనసాగనున్నది. పోస్ట్ ఆఫీస్, విద్యానగర్ ప్రాంతాలలో వనమాను అభినందిస్తూ భారీ క్రేన్లతో భారీ గజమాల ఏర్పాట్లు చేస్తున్నారు. కొత్తగూడెం పట్టణం అంతా గులాబీమయం కానుంది. ఎక్కడ చూసినా టిఆర్ఎస్ కార్యకర్తలు హడావుడి కొనసాగుతోంది. కొత్తగూడెం గడ్డ వనమా అడ్డా అంటూ పోస్టల్ ఏర్పాటు చేస్తున్నారు.



## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- ప్రతి గడపకు పార్టీని చేరవేయాల్సిన బాధ్యత యువత పైనే ఉంది
- ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలి
- రానున్న ఎన్నికల్లో యువత కీలక పాత్ర వహించాలి
- యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్
- ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కేక్ కట్ చేసిన యువజన కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు
- పార్టీ జెండా ఆవిష్కరించిన కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్

2

## వీధి వ్యాపారులకు బాసటగా..

- లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో వీధి చిరు వ్యాపారులకు 15 గొడుగులు పంపిణీ
- నిరుపేదలకు క్లబ్ సేవలు అభినందనీయం
- వీధి వ్యాపారులకు బాసటగా నిలవడం శుభపరిణామం
- కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్

5

# గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి

**సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

గృహలక్ష్మి పథకానికి గడువు నెలరోజుల వరకు పెంచాలని సీపీఐ (ఎం), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. సొంత ఇంటి జాగా ఉండి ఇల్లు నిర్మించుకునే పేదలు గృహ లక్ష్మీ పథకం కోసం ఈ నెల 10లోపే దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం గడువు విధించింది అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మీ సేవ కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సాంకేతిక కారణాలతో చేయకపోవడం వల్ల ఈ గడువు సరిపోదు అని పేర్కొన్నారు. ఫలితంగా కొంతమంది అర్హులు ఈ పథకానికి దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, కాబట్టి దరఖాస్తు గడువును మరో నెల రోజుల వరకు పొడిగించాలని ఎలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా ఈ పథకాన్ని అమలు చేయాలని కోరారు మొదటి విడత గృహలక్ష్మి పథకం ద్వారా ప్రతీ నియోజకవర్గానికి మూడువేల ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. అయినప్పటికీ మార్గదర్శకాల్లో పేర్కొన్న కొన్ని అంశాల వల్ల కొంతమంది అర్హులు దూరమవుతున్నారని అన్నారు. వేలాది ఆహార భద్రత కార్డుల దరఖాస్తును పరిష్కరించకుండా ప్రభుత్వం తన దగ్గర పెండింగ్లో పెట్టుకోవడంతో చాలామంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు చిన్నరేకులు, రూములు వేసుకొని నివసిస్తున్న పేదలు 59 జీవో కింద ఇంటి స్థలాలు పొందారని తెలిపారు వారికి ప్రభుత్వం మండి చేయి చూపడం సరైనది కాదని విమర్శించారు. ఎన్నికల ముందు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఐదు లక్షల ఇస్తామన్న హామీని రూ.3 లక్షలకు కుదించడంతో పేదల ఇంటి నిర్మాణం భారంగా మారనుందని పేర్కొన్నారు.

# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

- ప్రతి గడపకు పార్టీని చేరవేయాల్సిన బాధ్యత యువత పైనే ఉంది
- ప్రతి ఒక్కరూ సైనికుల వలే పనిచేయాలి
- రానున్న ఎన్నికల్లో యువత కీలక పాత్ర వహించాలి
- యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్
- ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కేక్ కట్ చేసిన యువజన కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు
- పార్టీ జెండా ఆవిష్కరించిన కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్





శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్‌లకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉందని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రవేశపెట్టిన డిక్లరేషన్‌ను ప్రతి గడపకు చేరవేయాల్సిన బాధ్యత యువత పైనే ఉందని, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు సైనికుల వలే పనిచేయాలని, రానున్న ఎన్నికల్లో యువత కీలక పాత్ర వహించాలని యూత్ కాంగ్రెస్ కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ అన్నారు. యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగాల ప్రభాకర్ ముదిరాజ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ కుమార్ ఆదేశానుసారం బుధవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బస్టాండ్ సెంటర్లోని డిసిసి కార్యాలయం వద్ద కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ జెండా ఆవిష్కరించారు. అనంతరం డిసిసి కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం రాజశేఖర్ మాట్లాడుతూ.. యువత తలుచుకుంటే ఏదైనా సాధించగలరని, రానున్న ఎన్నికల్లో యువత కీలక పాత్ర వహించాలని, యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన వరంగల్ డిక్లరేషన్, ప్రియాంక గాంధీ ప్రవేశపెట్టిన అటువంటి యూత్ డిక్లరేషన్ నియోజకవర్గంలోని ప్రతి గడపకు చేరవేయాల్సిన బాధ్యత యువత పైనే ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుల వలే పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి, పినపాక ఎల్‌డిఎం కోఆర్డినేటర్ మోతుకూరి ధర్మారావు, జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు, గాండ్ల సురేష్, చుంచుపల్లి మండల నాయకుడు పెగడ బిక్షపతి, కొత్తగూడెం నియోజకవర్గం ఎలక్షన్ కోఆర్డినేటర్ మనీ, కొత్తగూడెం నియోజకవర్గం జన సెక్రెటరీ కంది శివకుమార్, కొత్తగూడెం పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉస్మాన్ అలీ, పాల్వంచ పట్టణ అధ్యక్షుడు హెచ్ మధు, పాల్వంచ మండల అధ్యక్షుడు భూక్యా గిరిప్రసాద్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు బట్టు అరుణ్, విగ్నేష్, జోసఫ్, ఉదయ్ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం జిల్లా కమిటీ ఎన్నిక

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా షేక్.ఆంకుషావలి
- అసోసియేట్ ప్రెసిడెంట్‌గా అశోక్ చౌహాన్ ఏకగ్రీవ ఎన్నిక
- అభినందనలు తెలియజేసిన టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అమరానేని రామారావు



**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

"తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ"ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా షేక్.ఆంకుషావలి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా అశోక్ చౌహాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తగూడెం పురపాలక సంఘ కార్యాలయ సమావేశ మందిరము యందు "తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం టిఎన్జీవోస్ (అనుబంధ) స్టేట్ అడహక్ కమిటీ" కన్వీనర్ జి.ప్రభాకర్, కోకన్వీనర్ టి.పర్వతాలు, కమిటీ సభ్యులు సి.హెచ్. శ్రీనివాస గౌడ్, ఆర్. వెంకట్ గోపాల్, బి.రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఎన్జీవోస్ ప్రెసిడెంట్" అమరానేని రామారావు అద్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు. దీనిలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లందు, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ ఉద్యోగులతో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీను" ఏర్పాటు చేసి జిల్లా కమిటీను ఏర్పాటు చేయడం జరిగినది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నాలుగు మున్సిపాలిటిల ఉద్యోగులు అందరి సమక్షంలో జిల్లా కమిటిని ఎన్నికలు నిర్వహించుటకు గాను తెలంగాణ మున్సిపల్ సెంట్రల్ ఫోరం, భద్రాద్రి జిల్లా టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ ప్రతిపాదించగా నాలుగు మున్సిపాలిటిల ఉద్యోగులు అందరూ జిల్లా కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. "తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటి" అధ్యక్షులుగా షేక్.ఆంకుషావలి, అసోసియేట్ ప్రెసిడెంట్ అశోక్ చౌహాన్, సెక్రటరీ ఎల్.వి.సత్యనారాయణ, ట్రెజరర్ వి.సతీష్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లాలోని 4 మున్సిపాలిటిల ఉద్యోగులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైనా జిల్లా కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలియపరచినారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో బాద్యతలు అప్పగించిన మున్సిపల్ ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాము అండగా నిలబడతామని, తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. కమిటీలో పదవీబాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు, టిఎన్జీవోస్ నాయకులకు, మున్సిపల్ ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో బుధవారం సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలను హెడ్ ఆఫీస్‌లో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా జిఎం(సిపిపి) జక్కం రమేష్, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంతరావు, జిఎం(ఈ అండ్ ఎం) ట్రాన్స్‌పోర్ట్ ఎస్.జగన్ మోహన్‌రావు, ఎస్‌టి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు భాస్కర రావు, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ జనాభా హక్కుల పరిరక్షణ, పురోగతి కోసం ప్రతి ఏడాది ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని, పర్యావరణ పరిరక్షణ వంటి అంతర్జాతీయ అంశాల మెరుగుదల కోసం ఆదివాసీలు చేస్తున్న సేవలు, చేస్తున్న కృషికి గుర్తింపుగా కూడా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఆదివాసీల గురించి ఐక్యరాజ్యసమితి సందేశాన్ని వ్యాప్తి చేసేందుకు ఈ అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవంలో పాల్గొనేందుకు వివిధ దేశాల



ప్రజలను ప్రోత్సహిస్తున్నారు. సింగరేణిలో పని చేస్తున్న, సింగరేణి వలన భూములు కోల్పోయిన గిరిజనులకు సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్‌ని డైరెక్టర్ ఫైనాన్స్, డైరెక్టర్ పా, ఎన్.బలరాం కృషి వలన సింగరేణిలో గత కొన్ని సంవత్సరాలుగా ఉన్నటువంటి బ్యాక్లాగ్ 665 ఉద్యోగాలు, పిడిఎఫ్ 300 మందికి ఉద్యోగాలను భర్తీ చేశాం అని, రోస్టర్ ప్రకారం గిరిజన ఉద్యోగులకు ప్రమోషన్స్, పోస్టులను భర్తీ చేయటంలో కూడా రిజర్వేషన్ ప్రకారం ఇస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎం(సిపిపి) జక్కం రమేష్, జిఎం(పర్సనల్)



వెల్ఫేర్ అండ్ ఆర్‌సి కే.బసవయ్య, జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం బి.హనుమంత రావు, జిఎం(ఈ అండ్ ఎం) ట్రాన్స్పోర్ట్ ఎస్.జగన్ మోహన్ రావు, ఎస్‌టి సెంట్రల్ కమిటీ అధ్యక్షులు భాస్కర రావు, జనరల్ సెక్రటరీ భూక్య నాగేశ్వరరావు, లైసన్ ఆఫీసర్ కే.హాతిరామ్, చీఫ్ (ఈఈ అండ్ సిఎస్‌ఆర్) కవితా నాయుడు, హనరీ సెక్రటరీ మాధవన్ నాయక్, 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, డిజిఎం(పర్సనల్) అజయ్ కుమార్, డివై.పిఎం ఎల్.తిరుపతి, సుశీల్ కుమార్, శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, అధికారులు, ఎస్‌టి అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.










## సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ మండల కార్యదర్శిగా రమాదేవి

**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**


సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల ప్రధాన కార్యదర్శిగా వై.రమాదేవిని నియమిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ బొర్ర జయమ్మ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం పట్టణంలో సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ జిల్లా కార్యాలయంలో సంస్థ ఆఫీస్ కోఆర్డినేటర్ చింతల స్పందన నియమకపు ఉత్తర్వులను సంస్థ ఐడి కార్డ్‌ను రమాదేవికు అందచేశా రు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మహిళ సాధికారత కోసం, ఆపదలో ఉన్న మహిళలకు, భాదిత మహిళలకు రక్షణ, అండగా నిల్వడం కోసం సఖీ సంస్థతో కలిసి పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో భాధ్యతలు అప్పచెప్పిన సఖీ ఉమెన్ ప్రొటెక్షన్ అండ్ వెల్ఫేర్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షురాలు రారియన్ సుష్మా, జాతీయ కౌన్సిల్ సభ్యులు మహ్మద్ సల్మా, బాలిశెట్టి సత్యభామ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జోగు కళ్యాణి, జిల్లా కోఆర్డినేటర్ బోర్ర జయమ్మ లకు రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హసీన, ముత్తమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కల రాజశేఖర్‌ను అభినందించిన కలెక్టర్


**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గత 1190 రోజులుగా కొన్ని వేల మొక్కలు నాటిన ప్రకృతి హరితదీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు మొక్కల నుర్వి రాజశేఖర్ చేపట్టిన హరితదీక్షను తీసుకున్న నవభారత్ పాఠశాలలో చదువుతున్న 4 సవంత్సరాల చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్ ప్రతిరోజు ఒక మొక్కను నాటుతున్న విషయాన్ని ప్రకృతి హరితదీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు కలెక్టర్‌కి వివరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ చిరంజీవి విశ్వామిత్ర చౌహాన్‌ను, 8 సంవత్సరాలుగా ప్రతిరోజు క్రమం తప్పకుండా మొక్కలు నాటుతున్న నుర్వి రాజశేఖర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అభినందించారు. ఈ సందర్బంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌కి పూల మొక్కను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ యువనేత మూడ్ జయరామ్ నాయక్ పాల్గొన్నారు.



## పొంగులేటిని కలిసిన గద్దల రమేష్

**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**



తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం కొత్తగూడెం క్యాంపు కార్యాలయంలో పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ గద్దల రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెంలో రైల్వే స్టేషన్ ఎదురుగా లేపాక్షి హెూటల్ రోడ్డు శ్రీ సీతారామ జనరిక్ మందుల షాపు ఓపెన్‌కి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, పవన్, ప్రసాద్, జోషి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మొక్క సంరక్షించబడాలి

- అన్ని ప్లాంటేషన్లలో గ్యాప్ ఫిల్లింగ్‌లను పూర్తి చేయాలి
- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు అని చర్యలు చేపట్టాలి
- ప్రతి బజారులో సానిటేషన్ పనులు నిర్వహించాలి
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.మధుసూదన్ రాజు
- స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను తనిఖీ
- జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్‌తో కలిసి పరిశీలించిన అదనపు కలెక్టర్



**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

ప్రతి ఒక్క మొక్క సంరక్షించబడాలని, ఈ వర్షాకాలంలోనే అన్ని ప్లాంటేషన్లలో గ్యాప్ ఫిల్లింగ్‌లను పూర్తి చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు ముందస్తు అని చర్యలు చేపట్టాలని, ప్రతి బజారులో సానిటేషన్ పనులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.మధుసూదన్ రాజు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ పనులను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ జి మధుసూదన్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. చుంచుపల్లి మండలంలో విద్యానగర్, వెంకటేశ్వర కాలనీ, పెనుబల్లి గ్రామ పంచాయతీలను తిరిగి అక్కడ ఇటీవల కురిసిన భారీ వర్షాలకి జరుగుతున్న శానిటేషన్ పనులు, మోరీలు పొడిక తీయు విధానాన్ని, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వదులుట, గ్రామంలో బ్లీచింగ్ చల్లించు విధానాన్ని, ఫాగింగ్ చేస్తున్న విధానాన్ని, డంపింగ్ షెడ్లు, క్రిమిటోరియాలు, నర్సరీలు, ఏవెన్యూ ప్లాంటేషన్, డివైడర్ ప్లాంటేషన్ మల్టీ లేయర్ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాలను సందర్శించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.మధుసూదన్ రాజు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మీ రమాకాంత్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క మొక్క సంరక్షించబడాలనీ, అదేవిధంగా ఎక్కడైతే గ్యాప్ ఫీలింగ్ ఉన్నదో ఈ వర్షాకాలాన్ని వినియోగించుకొని అన్ని ప్లాంటేషన్లలో గల గ్యాప్ ఫిల్లింగ్‌లను పూర్తి చేయాలని తెలియజేసినారు. అక్కడ స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు అని చర్యలు చేపట్టాలని వారు హెచ్చరికలు జారీ చేశారు. జిల్లా పంచాయతీ అధికారి వారు రాంపురం, అంబేద్కర్ నగర్, ధన్బాద్, ప్రశాంతినగర్ గ్రామపంచాయతీలని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామపంచాయతీలలో నిర్వహించబడు తున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పారిశుద్ధ్య పనులు జరుగుతున్న విధానాలను అనగా గ్రామంలో బ్లీచింగ్ చల్లించు విధానాన్ని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వదులు విధానాన్ని, థీమో పాస్ పిచికారి చేయు విధానాన్ని,



క్రిమిటోరియలు, డంపింగ్ షెడ్లు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, సీజనల్ డిసీజెస్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే సీజనల్ డిసీజెస్ అనగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి వైరల్ జ్వరాలు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు నిర్వహించి గ్రామంలో ప్రతి బజారులో సానిటేషన్ పనులు నిర్వహించాలని తెలియజేసినారు. ప్రతిరోజు సాయంత్రం తప్పనిసరిగా ఫాగింగ్ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు హెచ్చరికలు జారీ చేశారు. అదేవిధంగా హెూం షెడ్ ప్లాంట్స్ మొక్కల పంపిణీ విధానాన్ని, దీనికి సంబంధించిన రికార్డును, మొక్కలు సంరక్షింపబడు రికార్డును ఎలా మెయింటైన్ చేస్తున్నారు అన్న విషయాన్ని పరిశీలించినారు. అదేవిధంగా గ్రామపంచాయతీ అన్ని రికార్డులను తనిఖీ చేసినారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట ఎంపీఓ గుంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు లలిత, అరుణ, ఉపేందర్, ఎం సి హెచ్ రఘు, బొంతు బాబురావు, వసంత, కుర్రా కార్తీక్ మొదలగు వారు, గ్రామపంచాయతీ సిబ్బంది, సీనియర్ పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవ తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్‌కు ఘన నివాళి

- ఆదివాసులను గుండెల్లో పెట్టుకునేది బీఎస్పీనే
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామేష్

**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

ప్రపంచ చరిత్ర గమనంలో అంతర్భాగం ఆదివాసీల జీవితమని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యెర్ర కామేష్ స్పష్టం చేశారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పాల్వంచ బస్టాండ్ వద్ద ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భం గా కామేష్ మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు ఎన్నో ఏళ్లుగా కొనసాగుతూ





ఉన్నాయని అన్నారు. అడవిని, ప్రకృతిని, ప్రకృతి నుంచి వారసత్వంగా వచ్చే సంపదలను కాపాడ డంలో ఆదివాసి సమాజం తరతరాలుగా ఒత్తిళ్లను, వేధింపులను తట్టుకొని నిలబడిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఆదివాసీలపై పెద్ద ఎత్తున అణచివేత ధోరణిని అధికార బీఆర్ఎస్ పార్టీ అవలంబిస్తోందని ఆరోపించారు.అగ్రవర్ణ దొరల చేతిలో ఆదివాసి బిడ్డలు నలిగిపోయారని అన్నారు.ఎన్నో ఏళ్లుగా అడవిని నమ్ముకొని జీవితాన్ని వెల్లదీసే ఆదివాసి బతుకులకు పోడు భూములకు పట్టాలు అంటూ ప్రచారం చేసుకున్నారన్నారు.ఎన్నో ఏళ్లుగా నలుగు తున్న సమస్యను కేవలం కంటితుడుపు చర్యగా తూతూ మంత్రంగా ఇచ్చినట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అడవిని నమ్ముకొని జీవించే ఆదివాసులను అడవి నుంచి తరిమి వేసేందుకు అధికార బిఆర్ఎస్ కుయుక్తులు పన్నుతుందని,వారి కలలు ఎప్పటికీ నెరవేరవని స్పష్టం చేశారు.ఆదివాసి జీవితాలలో భరోసా కల్పించాలంటే ఒక్క బీఎస్పీ పార్టీతోనే సాధ్యమవు తుందని అన్నారు.అగ్రవర్ణ,పెత్తందారీ నాయకుల పోకడలతో ఆదివాసి సమాజం విసిగి వేసారిందని అన్నారు.రానున్న రోజుల్లో అది ఓట్ల రూపంలో నిరూపితం కానున్నదని జోస్యం చెప్పారు.రాష్ట్రంలో ఆదివాసుల మనుగడే ప్రశ్నార్థకం చేసిన టిఆర్ఎస్ పార్టీని ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి తరిమి వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు కేతిని కుమారి, కాటబోయిన వసుంధర,ఏడెల్లి మర్థమ్మ, మంజు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపిపి దంపతులను అభినందించిన పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం

**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా బాదావత్ శాంతి బాధ్యతలు స్వీకరించి నాలుగు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని ఐదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఎంపిపి బాదవత్ శాంతి దంపతులకు పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం పక్షాన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మల్లవరపు రాజేష్, కార్యవర్గం సభ్యులు వెంకట్, అధ్యక్షులు, పంచాయతీరాజ్ నాలుగో తరగతి సంఘం భద్రాద్రి కొత్తగూడెం వారు హాజరైనారు.



# చట్టం ఎవరి చుట్టం కాదు..

- ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవు...
- వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్
- కొత్తగూడెంలో ట్రాఫిక్ ఎస్ఐ స్పెషల్ డ్రైవ్
- 100 వాహనాలు పట్టుకొన్న ఎస్సై నరేష్
- ట్రాఫిక్ నిబంధనలను కటువుగా అమలు చేస్తాం
- కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కే.నరేష్



**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల ప్రకారం బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ ఎస్ఐ కే నరేష్ కొరడ జులీపించాడు. కొత్తగూడెం ప్రధాన సెంటర్లో ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి కొందరు వాహనదారుడు యదేచ్ఛగా రోడ్లపైకి ద్విచక్ర వాహనాలు నడుపుతున్నారని నెంబర్ ప్లేట్లు సరిగా లేని వాహనాలను సుమారు వంద వాహనాలను పట్టుకొని ముందస్తు హెచ్చరికగా కొత్తగూడెం డిఎస్పి ఆధ్వర్యంలో వాహనదారులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో ఎస్పీ గారి ఆదేశాల ప్రకారం ట్రాఫిక్ నిబంధనలను కటువుగా అమలు చేస్తామన్నారు. వాహనదారులు నిబందనలను అనుసరించి నడపాలని ప్రత్యేకంగా నెంబర్ ప్లేట్ వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. చట్టం ముందు ఎవరు చుట్టం కాదని నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారి నైనా కూడా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రధానంగా పోలీస్ శాఖలో మార్పు రావాలని పోలీస్ స్టిక్కరింగ్ వేసుకుని నెంబర్ ప్లేట్ లేని వాహనాలను ప్రత్యేకంగా సీజ్ చేసి సుమారు 2000 రూపాయలు జరిమానా విధించారు. ట్రాఫిక్ నిబంధనలు అమలు పోలీస్ శాఖ నుంచే ప్రారంభం కావాలని ఇది ప్రతి ఒక్క వాహనదారులు గుర్తుంచుకునే విధంగా పోలీస్ వాహనాలను కూడా సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. నెంబర్ ప్లేట్ వాహనాలు వల్ల అనేక తప్పిదాలు జరుగుతున్నాయని ఇతర రాష్ట్రాల నుంచి నెంబర్ ప్లేట్ వాహనాలను దొంగిలించి కొందరు అసాంఘిక కార్యకాలపాలకు వినియోగిస్తున్నారని సూచించారు. చైన్ స్నాచింగ్కు పాల్పడుతున్నారని గంజాయి రవాణాకు అలాంటి వాహనాలను వినియోగిస్తున్నారని తెలిపారు . ఇలాంటి సందర్భంలోనే వాహనాల యజమాన్యాలకు అనేక ఇబ్బందులు కలుగుతాయని ఉద్దేశంతోటి తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు వేయించుకొని రావాలని సూచించారు. ద్విచక్ర వాహనాలను ఎక్కువమంది చిన్నపిల్లలకి మిర్చి వాహనాలు నడిపిస్తున్నారని అనుకోని ప్రమాదం జరిగితే తగిన మూల్యం చెల్లించుకోవాలని తల్లిదండ్రులకు హెచ్చరించారు.



**పోలీస్ స్టిక్కరింగ్ నో నెంబర్ ప్లేట్ రూ.2000 జరిమానా**

ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ సారథ్యంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఎక్కువమంది పోలీస్ స్టిక్కరింగ్ చేసిన వాహనాలను పట్టుకున్నారు. నెంబర్ ప్లేట్ బిగించకుండా పోలీస్ స్టిక్కరింగ్తున్న వాహనాలకు ఒక్కొక్కదానికి రూ రెండు వేల రూపాయలు జరినామ విధించాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయాలంటే ముందు పోలీస్ శాఖనుంచి మార్పు రావాలని సదుద్దేశంతో ఈ జరిమానా విధిస్తున్నట్టు తెలిపారు.

**మరో మూడు రోజుల్లో మరోసారి స్పెషల్ డ్రైవ్... ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్.**

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రానున్న మూడు రోజుల వ్యవధిలో మరోసారి స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనను అమలు చేసే భాగంగా ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న వాహనాలను సైతం సీజ్ చేస్తామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఎవరు ఉల్లంఘించరాదని ప్రభుత్వ ఉద్యోగులైన జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.



# వీధి వ్యాపారులకు బాసటగా..

- వీధి చిరు వ్యాపారులకు 15 గొడుగులు పంపిణీ
- లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో అందజేత
- కృతజ్ఞతలు తెలియజేసిన వీధి వ్యాపారులు..
- నిరుపేదలకు క్లబ్ సేవలు అభినందనీయం
- వీధి వ్యాపారులకు బాసటగా నిలవడం శుభపరిణామం
- కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహామాన్




**శామ్, ఆగష్టు09(కెరటం ప్రతినిధి)**

రోడ్లు వెంట చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వీధి వ్యాపారులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారికి బాసటగా నిలిచింది కొత్తగూడెం లయన్స్ క్లబ్. వీధిల్లో వ్యాపారం చేసుకునే 15మందికి పెద్ద గొడుగులను అందజేసి వారికి అండగా నిలిచింది. ఈ గొడుగులను కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహామాన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహామాన్ మాట్లాడుతూ.. లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సుమారు 200 పైగా దేశాల్లో సేవలు అందించడం, ప్రకృతి వైపరీత్యాలు అప్పుడు గాని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడం కానీ, ఎక్కడ పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అవసరం ఉన్న లయన్స్ క్లబ్ సొంత కుటుంబ సభ్యులు లాగా ఆదుకోవడం, అనేక వైద్య శిబిరాలు, ఏర్పాటు చేయడం లయన్స్ కే చెందుతుందని తెలియజేశారు. ముఖ్యంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, ప్లాస్టిక్ కవర్లు వాడకుండా, చేతి సంచులు పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ కొత్తగూడెం సేవలను కొనియాడుతూ సభ్యులందరినీ అభినందించారు. పంపిణీ చేస్తున్న ఈ పెద్ద గొడుగులు వేసవి, వర్షాకాలంలో చక్కగా వ్యాపారులకు ఉపయోగ పడతాయి అని అన్నారు. 15 మంది వీధి వ్యాపారులకు లయన్స్ క్లబ్ లోగో వున్న పెద్ద గొడుగులు డీఎస్పీ చేతుల మీదుగా అందచేసారు. ఈ సందర్భంగా సీనియర్ లయన్స్ సభ్యులూ మోరిసెట్టి మోహనరావు, ఆముడల వెంకట నరసయ్యలను డీఎస్పీ అబ్దుల్ రెహ్మాన్ షాల్‌తో సన్మానించారు. అనంతరం క్లబ్‌లో మొక్కను నాటారు. లయన్స్ క్లబ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కొత్తగూడెం క్లబ్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ లయన్ సంగం వెంకట పుల్లయ్య, కొత్తగూడెం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి, కార్యదర్శి లగడపాటి రమేష్, కోశాధికారి చెరుకు శ్రీనివాస్, సభ్యులు మన్నెం జవహర్ రెడ్డి, మోరి షెట్టీ మోహనరావు, ఆముదాల వెంకట్ నర్సయ్య, మోడెమ్ మోహనరావు, పల్లపోతు శ్రీనివాస్, కూర శ్రీధర్, కోనేరు నాగేశ్వరావు, శ్రీధర్ రావు, కొయ్యడా నగేశ్, మరియు ఎంపిక చేయబడిన వీధి చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

